'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : 2026 నూతన సంవత్సర విశాలాంధ్ర క్యాలెండర్‌ను మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి చేతుల మీదగా బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ కొండ్రగుంట శ్రీనివాసరావు కర్ణ కోటిరెడ్డి రమణయ్య సర్పంచి షేక్ చిన మస్తాన్ మండవ మురళి పల్లపోతు రమేష్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

'విశాలాంధ్ర' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీసీఎంఎస్ చైర్మన్

విశాలాంధ్ర -వెలిగండ్ల : విశాలాంధ్ర నూతన క్యాలెండర్ ను ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి చేతుల మీదుగా బుధవారం తెలుగుదేశం కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం వార్తావని రూపంలో వారి సమస్యలపై వెలుగెత్తి చాటుతున్న దినపత్రిక విశాలాంధ్రని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మస్తాన్ రెడ్డి తిరుపతిరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కోటి ఆశలతో... కొత్త సంవత్సరంలోకి

- పశ్చిమ ప్రాంత వాసుల కల నెరవేరింది
- ప్రకాశంలో చేరిన అద్దంకి, కందుకూరు
- నూతన సంవత్సర వేడుకలకు సర్వం సిద్ధం
- అందుబాటులో ఎమ్మెల్యేలు
- పార్టీ కార్యాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు
- 12 గంటల నుంచే యువత ఉత్సాహం
- ప్రజా ప్రతినిధుల ఇళ్ల వద్ద బారులు తీరిన జనం
- నూతన సంవత్సరాన్ని వెల్‌కం పలికిన యువతీ యువకులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి జిల్లా ప్రజలు అడుగుపెట్టారు. 2025లో ప్రకాశం జిల్లా ప్రాంత వాసుల కలను కూటమి ప్రభుత్వం నెరవేర్చింది. ఎన్నో దశాబ్దాల కలను సాకారం చేస్తూ మార్కాపురం ప్రాంతాన్ని జిల్లా కేంద్రంగా ప్రకటించడంతో పాటు నెల్లూరు జిల్లాలో కలిసిన కందుకూరును బాపట్ల జిల్లాలో ఉన్న అద్దంకిని ప్రకాశం జిల్లాలో విలీనం చేశారు. దీంతో జిల్లా ప్రజలకు కొత్త సంవత్సరం కొత్త పాలనతో కూటమి ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందన్న ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఒడిదుడుకుల మధ్య 2025 సంవత్సరాన్ని గడిపిన ప్రజలు కోటి ఆశలతో కొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టారు. నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కేంద్రమైన ఒంగోలు, మార్కాపురంతో పాటు అద్దంకి, కందుకూరు, దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి వంటి నియోజకవర్గ కేంద్రాలతో పాటు పెద్ద పెద్ద సెంటర్‌లలో నూతన సంవత్సర సందడి మంగళవారం నుండే ప్రారంభమైంది. ప్రధాన వ్యాపార కూడళ్లన్ని ప్రత్యేక విద్యుద్దీపాలతో పెద్దపెద్ద భారీ కేకులు షాపుల వద్ద ఉంచారు. పలువురు వ్యాపారస్తులు ప్రత్యేక ఆఫర్‌లను ప్రకటించారు. యువతీ యువలకు సంతోషానికి అవధులు లేకుండా పోయాయి. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం కూడా వైన్‌షాపులు, బార్‌లు, రెస్టారెంట్‌లు 31,1వ తేదీ ఒంటిగంట వరకు అమ్మకాలు చేసుకునేందుకు అవకాశం కల్పించడంతో మద్యం బాబుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. మరోపక్క ప్రజా ప్రతినిధులు ఇళ్ల వద్ద అభిమానుల తాకిడి రాత్రి 12 గంటల నుంచే ప్రారంభమైంది. రాత్రిపూట ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌తో పాటు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, కొండేపి, దర్శి ఎమ్మెల్యేలు విజయ్‌కుమార్, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డితో పాటు దర్శి టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, యర్రగొండపాలెం టీడీపీ ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు కొండేపి నియోజకవర్గంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, మారిటైంబోర్డు చైర్మన్ దామచర్ల సత్య ఇళ్ల వద్ద నూతన సంవత్సర వేడుకల సందడి మొదలైంది. అభిమానులు పెద్ద ఎత్తున నాయకుల ఇళ్లవద్దకు చేరుకొని రాత్రి 12 గంటలు దాటిన వెంటనే కేక్‌లు కట్‌చేసి కొత్త సంవత్సరానికి వెల్‌కం పలికారు. కొందరు బాణసంచా పేల్చి సంతోషాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాలకు విద్యుత్ అలంకరణలు చేసి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వెనుకబడిన మార్కాపురం జిల్లా అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మార్కాపురం జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవ సభలో మంత్రి డోలా

విశాలాంధ్ర-మార్కాపురం : వెనుకబడిన మార్కాపురం జిల్లాను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన నేపథ్యంలో బుధవారం పట్టణ శివారులో ఉన్న ఆర్‌ఆర్ భవనంలో నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి బాల వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో పశ్చిమ ప్రాంతాన్ని వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజానికం మార్కాపురం జిల్లా కావాలని కోరుతూ ప్రజాస్వామ్యబద్ధంగా పెద్ద ఎత్తున ఆందోళన చేసినప్పటికీ నాటి పాలకవర్గం ఏ మాత్రం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు అధికారం చేపట్టగానే మార్కాపురాన్ని జిల్లాగా ప్రకటించడం హర్షణీయమన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షల మేరకు ముందుకు వెళ్తుందని అన్నారు. నూతన జిల్లా ఏర్పాటు ద్వారా ఈ ప్రాంత ప్రజలకు పరిపాలన మరింత సులభతరమవుతుందని అన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఒకవైపు ప్రయత్నం చేస్తుంటే మరోవైపు వైసీపీ పార్టీ పెట్టుబడిదారులను రాకుండా అడ్డుకుంటూ అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని ఆయన విమర్శించారు. పశ్చిమ ప్రాంత ప్రజల ఆశాజ్యోతి అయిన వెలిగొండ ప్రాజెక్టును కూడా 2026కు పూర్తిచేసి తాగు, సాగు నీటిని అందిస్తామని స్పష్టం చేశారు. ఇంచార్జి కలెక్టర్ పి.రాజబాబు మాట్లాడుతూ నూతన జిల్లా ఏర్పడటం వలన అన్ని శాఖల ఉన్నతాధికారులతో పాటు ఎస్పీ, కలెక్టర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉంటారని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టుతో పాటు ఇప్పటికే ఈ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు అడుగులు పడ్డాయన్నారు. రానున్న రోజుల్లో అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్కాపురం మారుతుంది అన్నారు. ఎస్పీ హర్ష వర్ధన్ రాజు మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ఏర్పడటం వలన శాంతిభద్రతలపై మరింత దృష్టి పెట్టే అవకాశం లభించిందన్నారు. మొట్ట మొదటి ఎస్పీగా తాను ఉండే అవకాశం రావడాన్ని అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ మార్కాపురం జిల్లా కోసం 2 నెలలకు పైగా ఈ ప్రాంత ప్రజలు గతంలో పోరాడారని, అదే స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు. మార్కా'పూర్' అని కాకుండా, అభివృద్ధి ప్రతిధ్వనించేలా ఇకనుంచి మార్కా'పురం' అని పిలుచుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ప్రకాశం జిల్లా డిఆర్‌ఓ బి.చిన ఓబులేసు, మార్కాపురం ఇన్చార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస్, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, పలు శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతన జిల్లా అభివృద్ధి పథంలో నడిచేలా పనితీరుపై ఆయన దిశా నిర్దేశం చేశారు.

పెదబాబు మృతి ప్రజానాట్యమండలికి తీరని లోటు

విశాలాంధ్ర - ఒంగోలు : దాసరి పెదబాబు మృతి ఏపీ ప్రజానాట్యమండలికి తీరని లోటు అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పేర్కొన్నారు. ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు దాసరి పెదబాబు అనారోగ్యంతో మరణించారు. సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామానికి చెందిన పెదబాబు చిన్న నాటి నుండి పాటలు రాయటం, నాటకాలు రాయటమే కాకుండా నటుడుగా కూడా రాణించారు. ఏపీ ప్రజానాట్యమండలిలో చేరి ప్రజలను తన పాటలు, నాటికలు ద్వారా చైతన్యపరచటమే కాకుండా ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ద్వారా వ్యవసాయ కూలీల ఉద్యమాలకు అండగా నిలిచేవారు. పెదబాబు పార్థీవ దేహాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి సందర్శించి ఘనంగా నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, సంతనూతలపాడు నియోజక వర్గం కార్యదర్శి నల్లూరి మురళి, మండల కార్యదర్శి ముత్తన అంజయ్య, ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ, బంగారయ్య, నూకతోటి మధు, ఇ.నరసింహారావు పాల్గొన్నారు.

వెంకన్న సన్నిధిలో దామచర్ల, మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : వైకుంట ఏకాదశిని పురస్కరించుకుని బుధవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు కుటుంబ సభ్యులు తిరుమల క్షేత్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. రాష్ట్రంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో ఉండాలని ఈసందర్భంగా వెంకన్న స్వామిని మొక్కుకున్నారు.

పామూరులో ముగ్గురిని ఢీకొన్న లారీ

ఒకరు మృతి, ఇద్దరికి స్వల్పగాయాలు

విశాలాంధ్ర-పామూరు : మండల కేంద్రమైన పామూరు పట్టణం శివారులో ముగ్గురు వ్యక్తులను లారీ ఢీ కొట్టిన సంఘటన బుధవారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణ శివారు ప్రాంతం అయోధ్య నగర్ సమీపంలో 167 బి జాతీయ రహదారి ప్రక్కన నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులను గుర్తు తెలియని లారీ ఢీ కొట్టింది. క్షతగాత్రులను వైద్యశాలలో చేర్పించి లారీతో డ్రైవర్ పరారయ్యాడు. క్షతగాత్రులు నెల్లూరు జిల్లా నరవాడ కు చెందిన వారుగా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన మేకల నారయ్య (76)ను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలిస్తుండగా మధ్యలో మృతి చెందినట్లు తెలిసింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ తీగ తెగి అరటి తోట దహనం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని పామూరు పల్లెలో రమణారెడ్డికి చెందిన అరటి తోటలో విద్యుత్ తీగ తెగిపడడంతో అరటి తోట మొత్తం అగ్నికి ఆహుతి అయింది. గిద్దలూరు ఫైర్ ఇంజన్ వారు మంటలను అదుపు చేశారని, సుమారు ఎకరా అరటిపంటకు నష్టం జరిగిందని రైతు వాపోయారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - గిద్దలూరు : పెదవర్గల సంక్షేమం కోసమే కూటమి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. బుధవారం గిద్దలూరు రాచర్ల రోడ్డులో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అని మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఒకటో తేదీ దాటిన తర్వాత కూడా పెన్షన్లను పంపిణీ కోసం అవస్థలు పడ్డాయని కూటమి ప్రభుత్వం ఒకటి కంటే ముందుగానే పేదల ముఖాల్లో చిరునవ్వు చూసే ఉద్దేశంతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గిద్దలూరు అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు పట్టణంలో పారిశుధ్యాన్ని మెరుగుపరిచి అంటే వర్గాల మనసును దోచుకున్న సిబ్బందిని ఆయన అభినందించారు పారిశుద్ధం ఎలా ఉంది అంటూ పింఛన్కు వచ్చిన వృద్ధులను మహిళలను అడిగి వారు సంతృప్తి వ్యక్తం చేయడంతో మరింత మెరుగు పరుస్తామని ప్రజలు సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ ఈవి రమణబాబు, గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, స్థానిక తెలుగుదేశం నాయకులు పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, బద్రి బాషా, అబ్బు ఓబయ్య, ఓబిలిబోయిన వెంకటయ్య, బొజ్జా రంగనాథ్, ఉలాపు బాల చెన్నయ్య, గులాం గోవింద్, సాగనబోయిన శ్రీనివాసులు, పట్టణ కౌన్సిలర్లు బూనబోయిన చంద్రశేఖర్, లోక్కు రమేష్, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ పెద్ద మస్తాన్, గోపారపు గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఎమ్మెల్యే 'ఉగ్ర' పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : ఎన్టీఆర్ భరోసా పింఛన్లను కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులోలబ్ధిదారులకు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పంపిణీ చేశారు. లబ్ధిదారులకునూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాది మీకు మంచి జరగాలని కోరుకుంటూ ఒక రోజు ముందుగానే పింఛను సొమ్ము అందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికే దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.50 వేల కోట్లకుపైగా పింఛన్లపై ఖర్చు పెట్టినట్లు తెలిపారు. 1వ తేదీన పింఛను ఇవ్వాల్సి ఉన్నా కొత్త ఏడాది సందర్భంగా ఒక రోజు ముందే 31వ తేదీనే మీ ఇళ్ల వద్ద పింఛన్ పంచే ఏర్పాటు చేసినట్లు పేదల జీవితాలకు ఆర్థిక భరోసా కల్పించే పింఛను పంపిణీ మాకు అత్యంత సంతృప్తిని కలిగించే సంక్షేమ కార్యక్రమం అని తెలియజేస్తూ అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు కనిగిరి మున్సిపల్ కమిషనర్ పర్వత నేని శ్రీధర్ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు

ఘనంగా లవ్‌ఫీస్ట్ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : సిఈ సొసైటీ కబాడీ పాలెం ఆధ్వర్యంలో కబాడీపాలెం కమ్యూనిటీ హాలు ఆవరణంలో లవ్ ఫీస్ట్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ప్రముఖ పారిశ్రామిక వేత్త మండవ మురళీకృష్ణ మాట్లా డుతూ క్రిస్మస్ రోజు నుండి సంవత్సరం చివరి వరకు అందరూ ఒక చోట చేరి లవ్ ఫీస్ట్ వేడుకలను నిర్వహించుకోవటం అభినందనీమన్నారు. ఉపాస హాస్పిటల్ ఎండి డాక్టర్ చవల ప్రకాష్ మాట్లాడుతూ క్రిస్మస్ ముగింపులో లవ్‌ఫీస్ట్(ప్రేమవిందు) అందరూ ఒకచోట చేరి జరుపుకోవటం ఐక్యతకు మానవ సంబంధాలకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎజె సొల్యూషన్స్ ప్రియ చలికాలంలో ఇబ్బందులు పడుతున్న పేదలకు అతిధుల చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ల సుబ్బారావు, బిసి సమైఖ్య సమితి రాష్ట్ర నాయకులు, సినీ నటులు దన్నారపు మస్తాన్‌రావు, చైతన్య సప్తర భారతి అధ్యక్షులు నూకతోటి శరత్‌కుమార్, చిక్కాల కిరణ్ కుమార్‌తో పాటుగా సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసిన శివప్రసాద్ చారి

విశాలాంధ్ర-సిఎస్ పురం : ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో పనిచేసి విద్యార్థిని విద్యార్థులలో నైపుణ్యాలు పెంపొందించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులలో శివప్రసాదాచారి మొదటి వరుసలో ఉంటారని సిఎస్ పురం ఎంఈఓ జే ప్రసాదరావు తెలియజేశారు. బుధవారం పదవీ విరమణ చేసిన పెద రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు శివప్రసాదాచారి ఉద్యోగ విరమణ సన్మాన సభ పెద రాజుపాలెం ప్రధానోపాధ్యాయులు కేశినేని వెంకటేశ్వర్లు అధ్యక్షతన స్కూల్ ఆవరణలో ఘనంగా జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రసాదరావు మాట్లాడుతూ ఉద్యోగ విరమణ సహజమే అని టీచర్ తన ఉద్యోగ జీవితంలో చక్కగా పనిచేశారని కొనియాడారు. సిఎస్పురం ఎంఈఓ 2 రాజాల కొండారెడ్డి మాట్లాడుతూ శివప్రసాదాచారి విద్యార్థుల మనసుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు శివప్రసాదాచారి ని ప్రశంసించారు. ఉపాధ్యాయ జీవితంలో వీరు నిబద్ధతతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని ఏపీటీఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, జిల్లా కార్యదర్శి జి రామక్రిష్ణ, సి యస్ పురం మండల అధ్యక్షులు తోట శ్రీనివాసులు, యుటిఎఫ్ నాయకులు సాంబశివ రావు, ఎస్ టి యునాయకులు బి వెంగళ రెడ్డి, బి టి ఏ మార్కాపురం జిల్లా అధ్యక్షులు ఎల్ ఆంథోనీ తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రజా రంజక పాలన

టీడీపీ దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి పథకాలు అందిస్తూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నారని టిడిపి దర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండల కేంద్రమైన ముండ్లమూరులో బుధవారం ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల చిరునవ్వే చూడాలని లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రమం తప్పకుండా ఒకటవ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నారని తెలిపారు. ఆర్థిక భారంలో ఉన్న రాష్ట్రాన్ని పాలన గాడిలో పెడుతూ తిరిగి స్వర్ణాంధ్రగా ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చి దిద్దుతూ సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళు వలె ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు అందిస్తున్నారన్నారు. 18 నెలలుగా కూటమి పాలనలో ప్రతి ఇంటింటికి పింఛన్లు చేర్చగలిగాము అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేదరమెట్ల నారాయణమ్మ, టిడిపి మండల అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకటరావు, మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి కొక్కెర నాగరాజు, మండల సీనియర్ నాయకులు గోపన బోయిన శ్రీనివాసరావు, మండల టిడిపి యువ నాయకులు బేతపూడి రామారావు, సొసైటీ అధ్యక్షులు మెదరమెట్ల నారాయణస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన 'దద్దాల'

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి వైయస్‌ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ నియోజకవర్గం ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనల్లో ఆయన తెలిపారు.నూతన సంవత్సరం వేడుకలు ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు. ప్రతి పనిలోనూ విజయం సాధించాలని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు.

నైతిక విలువలు భోదిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయాలి

జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : విద్యార్థులకు నైతిక విలువలు బోధిస్తూ, విద్యాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన దోర్నాలోని వెల్ఫేర్ రెసిడెన్స్ స్కూల్, హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థులకు వసతుల గదుల గురించి ప్రిన్సిపాల్ తెలియజేశారు. బాలుర వసతులు మరియు విద్య, టాయిలెట్స్, బాత్రూమ్స్ స్థితి,లైట్లు, ఫ్యాన్లు, భోజన ఏర్పాట్లు, శుభ్రత అండ్ హైజీన్ పరిశీలించారు. హాస్టల్ మరియు స్కూల్ ఆవరణలో ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు పిల్లలకు నైతిక విలువలను బోధిస్తూ మాజీ రాష్ట్రపతి అయిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవిత చరిత్రను వివరించారు. గుర్తించిన లోపాలు బోర్డు రిపైర్స్ గుర్తించి డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ వారితో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలకు సూచనలు ఇచ్చారు. అన్ని కేర్‌టేకర్లు, సంబంధిత అధికారులు వసతి గృహాలలో శుభ్రత, ప్రాథమిక సౌకర్యాలు, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. గుర్తించిన సమస్యలను వెంటనే సరిచేసి రిపోర్ట్ ఇవ్వాలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వారితో పాటు దోర్నాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మీ ప్రసన్న దేవి, డిప్యూటీ ఎంపీడీవో ఎస్.శివ కోటేశ్వరరావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడికి చేరాలన్నదే 'గొట్టిపాటి' లక్ష్యం

విశాలాంధ్ర -తాళ్లూరు: కూటమి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి అర్హుడికి చేరాలన్నదే టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్ సాగర్‌ల లక్ష్యమని వక్తలు అన్నారు. తాళ్లూరు మండలంలో ఎన్‌టిఆర్ ఆర్ భరోసా పెన్షన్‌లు బుధవారం పంపిణీ చేసారు. ఆయా పంపిణీలలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు. తాళ్లూరులో వైస్ ఎంపీపీ ఇడమకంటి వెంకటేశ్వర రెడ్డి, ఇడమకంటి శ్రీనివాస రెడ్డిలు పాల్గొని పెన్షన్‌ల పంపిణీ ప్రారంభించారు. శివరామపురంలో డీఎల్‌డీఓ సువార్త, ఎంపీడీఓ అజిత, డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస రావులు పాల్గొని పెన్షన్‌లు పంపిణీ చేసారు. మండలంలో మొత్తం 6149 పలు రకాల పెన్షన్‌లు ఉండగా అందులో 89శాతం వరకు పంపిణీ చేసినట్లు ఎంపీడీఓ అజిత తెలిపారు.

ప్రకృతి సాగు యాక్షన్ ప్లాన్‌పై సమన్వయ సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర -తాళ్లూరు: ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంలో తనకు ఉన్న భూమిలో కొంత భాగం సంవత్సరం పొడవునా కూరగాయాలు, ఆకు కూరలు, చిరుధాన్యాలు పండించాలని వ్యవసాయాధికారి ప్రసాద రావు కోరారు. వెలుగు కార్యాలయంలో బుధవారం రైతు సాధికార సంస్థ నేషనల్ మిషన్ ఆన్ నాచ్యురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో ప్రకృతి సాగుపై యాక్షన్ ప్లాన్‌పై సమన్వయ సమావేశం నిర్వహించారు. సీఆర్‌పీ నాగేశ్వర రావు మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు ప్రకృతి సాగు, సహజ సాగు, పెరటి కూరల పెంపకం, మహిళలు పోషకాహార పంట ఉత్పత్తులను పండించే విధానం, అన్ని కాలాలో సాగు చేయు విధానంపై అవగాహన పెంపొందించారు. వెలుగు ఏపీఎం దేవరాజ్, ఎంఎంఎస్ అధ్యక్షురాలు సుజాత, సెక్రటరీ లీలమ్మ, స్త్రీ నిధి మెనేజర్ పవన్ కళ్యాణ్, సీసీలు మోహన రావు, కోటేశ్వ బాబు, ప్రకృతి సాగు ఇన్‌చార్జి నరసింహులు పాల్గొన్నారు.

శివరామపురంలో పంచాయతీ అవకతవకలపై విచారణ

విశాలాంధ్ర -తాళ్లూరు: శివరామపురంలో సర్పంచి, గతంలో పనిచేసిన గ్రామ కార్యదర్శి అక్రమంగా నిధులు దుర్వినియోగంపై ఉప సర్పంచి నారిపెద్ది రామ్మూర్తి ఫిర్యాదు మేరకు డీఎల్‌డీఓ సువార్త పాల్గొని విచారించారు. రామ్మూర్తి విచారణపై గతంలో ఒకసారి విచారణ చేయగా అప్పట్లో సర్పంచి హాజరు కాలేదు. దీంతో వాయిదా వేసారు. మరలా బుధవారం విచారణ నిర్వహించటానికి డీఎల్‌డీఓ, ఎంపీడీఓ అజితలు రాగా సర్పంచి వర్గీయులు గైర్హాజరు కావటంతో మరలా వాయిదా వేసి వెళ్లారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని వేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తుందని చెప్పారు. మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన భోజనాన్ని అందించాలని చెప్పారు. ఎంపీడీవో ఎం శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులకు అందించాలన్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ ఎస్కే కాలేషా వలిమాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థు లపై ప్రత్యేక దృష్టి సారించి ఉదయం సాయంత్రం వేళలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం

బోల్తా కొట్టిన ప్రైవేట్ ట్రావెల్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : ప్రైవేట్ ట్రావెల్ జాతీయ రహదారి 165 పై బోల్తా కొట్టిన సంఘటన బుధవారం పామూరు, తిమ్మారెడ్డిపల్లి మధ్యలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరు జిల్లా దుత్తలూరు వైపు నుండి పామూరు వైపు వస్తున్న ఎన్.ఎల్ 07బి0735 నెంబర్ గల కామాక్షి ట్రావెల్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. బస్సులో ప్రయాణికులు ఎవరూ లేనందువలన ప్రమాదం తప్పింది ప్రమాదానికి కారణం అతివేగమే అయి ఉంటుందని వాహనదారులు భావిస్తున్నారు. డ్రైవర్ కు గాయాలు కావడంతో 108 ద్వారా స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్సలు అందిస్తున్నారు.

జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి

- నిరుద్యోగ భృతి రూ.3వేలు ఇవ్వాలి
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్

విశాలాంధ్ర-పామూరు : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడుస్తున్నప్పటికీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీని ఒక్కటి కూడా అమలకు నోచుకోలేదని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక గుజ్జుల ఎల్లమందరెడ్డి భవన్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు నిరుద్యోగులకు అనేక హామీలు కురిపించి ఓట్లు వేయించుకొని, అధికారం చేపట్టిన తర్వాత వాటిని అమలు చేయడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానాలలో భాగంగా ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని చెప్పటం జరిగిందని, అధికారం వచ్చి రెండు జనవరిలు దాటిన జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని చెప్పారు. అలాగే లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు ఇస్తానని చెప్పి అధికారం వచ్చిన తర్వాత దాని గురించి మాట్లాడటం లేదని, అనేకమంది నిరుద్యోగులు డిగ్రీలు చేతపట్టుకొని అప్పులు చేసి మరి కోచింగ్ తీసుకొని నోటిఫికేషన్లు ఇస్తారని ఆశతో ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం మొండి చేయి చూపిందని అన్నారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం ముందుకు రావడం లేదని, వెంటనే వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అలాగే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 ఇవ్వాలని తదితర డిమాండ్ల మీద చలో అసెంబ్లీ నిర్వహిస్తామని నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నాయకులు మహేష్, మహేంద్ర, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే రౌడీషీట్‌లు ఓపెన్ చేస్తారా

- ఉద్యమ నేతలపై కేసులు సిగ్గుసిగ్గు
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్

విద్యార్థి యువజన రంగాల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాటాలు చేస్తున్న ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నేతలపై రైడీషీట్‌లు ఓపెన్ చేయటం రాష్ట్ర ప్రభుత్వం సిగ్గుపడాల్సిన విషయమని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.ప్రభాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశాఖ పట్నంలో నాయకులపై రౌడీషీట్ ఓపెన్ చేయటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. బూటకపు కేసులతో ఉద్యమాలను అణచలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెంటనే ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులపై రౌడీషీట్‌లను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని ప్రజాసంఘాలతో కలుపుకుని రాష్ట్ర వ్యాపిత ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రం

బొల్లా నరసింహారావు

విశాలాంధ్ర-పామూరు : ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని టిడిపి పామూరు మండల అధ్యక్షులు బొల్లా నరసింహారావు అన్నారు. రాజుపాలెం పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న శివప్రసాదాచారి పదవీ విరమణ సందర్భంగా బుధవారం సన్మాన సభ జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బొల్లా నరసింహారావు హాజరై శివప్రసాదా చారి దంపతులను శాలవతో సత్కరించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను తీర్చిదిద్ది పదవి విరమణ పొందిన శివప్రసాద చారి శేష జీవితం ఆనందంగా సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు గడపాలని నరసింహారావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నోసం నాగేంద్ర చారి, మండల వాణిజ్య విభాగం అధ్యక్షులు పోకా వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

విశాలాంధ్ర -కంభం : స్థానిక కందులాపురం గ్రామా పంచాయతి ఆవరణలో పంచాయతి స్వీపర్ పనిచేస్తున్న భూతపాటి పోలయ్య తోటి మహిళకార్మికులకు గ్రామస్తులకు బుధవారం చీరలు పంపిణీచేశారు. పోలయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది క్రిస్టమస్, నూతన సంవత్సర పండుగా సందర్భంగా తన సొంత డబ్బులతో నిరుపేదలకు చీరలు పంపిణీచేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండ వచ్చినవారికి భోజనాల పాకెట్స్ పంపిణీ చేస్తున్నాని తెలిపారు. తమ సొంత భూతపాటి సొసైటీ ఉందని తన సొంత నిధులతో కార్యక్రమాలు చేస్తున్ననని పేర్కొన్నారు. భూతపాటి పోలయ్య వికలాంగుడు అయినా మానవత్వానికి అందరు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు పాల్గొన్నారు.

చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కేసులే

విశాలాంధ్ర-కొమరోలు : డిసెంబర్ 31రాత్రి సమయంలో ఎవరైనా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు పెడతామని కొమరోలు ఎస్సై నాగరాజు హెచ్చరించారు. అర్ధరాత్రి ఒంటి గంట లోపల నూతన సంవత్సర వేడుకలు చేసుకోవాలని, ఒంటిగంట దాటితే ఎవరు బయట కనిపించినా వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉందని, నూతన సంవత్సర వేడుకలలో భాగంగా రాత్రి ఒంటిగంట వరకు మాత్రమే అనుమతులు ఉన్నాయని, ఆలోపల నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు. ర్యాలీలు నిర్వహించడం, డీజేలు పెట్టడం, అతిగా మద్యం సేవించి రోడ్లమీద కేకలు వేయడం, ఒక ద్విచక్ర వాహనంపై ముగ్గురు నలుగురు తిరుగుతూ అల్లరి చేయడం లాంటివి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి క్షణం పోలీసుల నిఘా ఉంటుందని తెలిపారు. కావున అందరూ శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఈ సందరరేగా ఆయన కోరారు. మండలంలో ఏవైనా సమస్యలు ఉంటే 9121102190 మొబైల్ నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఎస్పీ చేతులకు ఎస్సై నాగరాజుకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-కొమరోలు : ఎస్సై జె.నాగరాజు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. కొమరోలు పోలీస్ స్టేషన్లో కేసులు త్వరితగతిన పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపినందుకు ఎస్సై జె నాగరాజును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ప్రశంస పత్రంతో అభినందించినట్లు తెలిపారు.

రీ సర్వే వల్ల రైతులకు ప్రయోజనం

విశాలాంధ్ర-కొండేపి : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన రీ సర్వే రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని కొండపి తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. కొండపి మండలం వెన్నూరు రెవిన్యూ గ్రామంలో బుధవారం తాసిల్దార్ ఆధ్వర్యంలో రిసర్వేకు సంబంధించి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్ మొదలు కాబోతున్నందున ఇందు విషయమై వెన్నూరు గ్రామ సచివాలయం నందు గ్రామ సభ నిర్వహించి వెన్నూరు గ్రామ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొర్రెపాటి రామయ్య చౌదరి, రీ సర్వే డి.టి, మండల సర్వేయర్, గ్రామ రెవిన్యూ అధికారి మరియు విలేజ్ సర్వేయర్‌లు హాజరై గ్రామ సభను విజయవంతం చేయడం జరిగింది.

'విశాలాంధ్ర' క్యాలెండర్ ఆవిష్కరించిన గాంధీచౌదరి

విశాలాంధ్ర - సింగరాయకొండ : సింగరాయకొండ మండల 2026 నూతన సంవత్సర 'విశాలాంధ్ర' క్యాలెండరును స్థానిక సింగరాయకొండ మండల కేంద్రంలో బుధవారం నాడు పిబి ఛానల్ చైర్మన్, కలికివాయ మాజీ సర్పంచ్ మండలపు గాంధీచౌదరి ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చీమకుర్తి కృషచైతన్య, నాయకులు గుళ్ల వెంకటేష్, ఇమిడిచెట్టి రామారావు, సుదర్శి చంటి, మోటుపల్లి వెంకటేశ్వర్లు, వల్లెపు కోటేశ్వరరావు, ప్రేమల బాబురావు, టీవీ9 బాలకృష్ణ మరియు విశాలాంధ్ర పాఠకులు, అభిమానులు పాల్గొన్నారు.

తాగు నీటిని వృధా చేయొద్దు

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలకు సరఫరా అవుతున్న ఎన్ఎపీ త్రాగునీరును వృధా చేయవద్దని మండల ప్రత్యేక అధికారి సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని రమణారెడ్డి పాలెం గ్రామంలో జల రక్షా మాసం సందరరేగా నీటి ట్యాంకును పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తాగునీటి కొళాయిల వద్ద అపరిశుభ్రం చేయవద్దన్నారు. అపరిశుభ్రంగా ఉన్నందువలన వ్యాధులు ప్రబలుతాయని అన్నారు. ఎంపీడీవోఎం శ్రీదేవి మాట్లాడుతూ గ్రామస్తులు నీటి పంపుల వద్ద, ట్యాంకుల వద్ద, చేతిపంపుల వద్ద బట్టలు ఉతకవద్దని అని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్కే సమీర్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటిపన్ను ఆన్‌లైన్ ద్వారా చెల్లించండి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : ప్రతి ఇంటి పన్ను ఆన్‌లైన్ విధానం ద్వారా, ముఖ్యంగా క్యూ ఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మండల కేంద్రమైన దోర్నాల్లోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ పారదర్శక వసూళ్లతో గ్రామపంచాయతీ ఆదాయ వనరులు పెరుగుతాయి, అభివృద్ధి వేగవంత మవుతుంది. ఇంటి పన్ను వసూళ్ల ప్రచారంలో భాగంగా ప్రధాన వీధుల్లో స్టిక్కర్లు అతికించడం ద్వారా ఇంటి పన్ను వసూలు పురోగతి వేగవంతం అవుతాయని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ డిసెంబర్ నెలను సేఫ్ వాటర్ నెలగా గా ప్రకటించిన నేపధ్యంలో, ప్రతి 15 రోజులకు ఒకసారి అన్ని ట్యాంకులను పూర్తిగా శుభ్రపరచాలి.శుభ్రపరిచిన తరువాత ట్యాంకులను పూర్తిగా నీటితో నింపి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలి. నీటి నమూనాలను పరీక్షించి ఎలాంటి కలుషితత లేకుండా నిర్ధారించాలి.బోర్ల నీటి నమూనాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్ సహాయంతో ద్వారా ప్రజల సమక్షంలో పరీక్షించాలి. పరీక్షల వివరాలను కచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలి. గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడంలో బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీ ప్రశులాదేవి,డిప్యూటీ ఎంపీడీవో ఎన్. శివ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - నాగులుప్పలపాడు: రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ సూచించారు. బుధవారం మండలంలోని కండ్లగుంట గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం ప్రతి ఒక్కరికి అందుతుంది అని అన్నారు. చట్టం ముందు ప్రతి ఒక్కరు సమానమని వివక్షలు ఉండవు అన్నారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక వ్యక్తి మరో వ్యక్తిపై వివక్షత చూపటం అంటరానితనం పాటించటం నేరం అని అన్నారు. 14 ఏళ్ల వయసులోపు బాల బాలికలు విధిగా విద్యను అభ్యసించాలి అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఆశాజ్యోతి తదితరులు ఉన్నారు.

పొలం ఉన్న ప్రతి రైతుకి ఫార్మర్ ఐడి

విశాలాంధ్ర-పెద్దారవీడు : పొలం ఉన్న ప్రతి రైతుకి ఫార్మర్ ఐడి ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి ఎన్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. బుధవారం రామాయపాలెం, సానికవరం పంచాయితీలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. జనవరి 1 నుండి కేంద్ర ప్రభుత్వం విడుదల చేయబోయే 22వ విడత పిఎం కిసాన్ నిధులు జమ కావాలంటే ప్రస్తుతం లబ్ధి పొందుతున్న ప్రతి రైతు ఫార్మర్ ఐడి చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెండు పంచాయితీల గ్రామ సర్పంచ్‌లు శ్రీ పొందుగుల వెంకటరెడ్డి, మూల రమణారెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీలో మంత్రి స్వామి

విశాలాంధ్ర-పొన్నలూరు : ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు, కార్మికులు వితంతువులు వ్యాధిగ్రస్తులకు తదితర బలహీన వర్గాల వారికి బుధవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పెన్షన్‌ను పంపిణీ చేశారు. మండలంలోని రాజోలపాడు, కొత్తపాలెం, కే.అగ్రహారం గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి స్వామి పెన్షన్ పంపిణీ చేశారు. కే.అగ్రహారం గ్రామంలో శివాలయం సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన సభలో మంత్రి స్వామి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం అయినది అన్నారు సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో 63.12 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రూ 2,743 కోట్లను ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సబ్ కలెక్టర్ హిమ వంశి, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు కర్ల కోటిరెడ్డి, మండల టిడిపి నాయకులు మండవ ప్రసాద్, పల్లపోతు రమేష్ బాబు, మండల మురళీమోహన్, సర్పంచ్ చిన్న మస్తాన్, పిల్లి వెంకట్ నారాయణ, పసల రమణయ్య, ఉన్నం శ్రీనివాసరావు, పిల్లి కృష్ణారెడ్డి, అనుమోలు సుధాకర్, కోటిరెడ్డి, చక్రవర్తి, తహసీల్దార్ వి.పుల్లారావు, ఎంపీడీవో డాక్టర్ పి.సుజాత, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర- వెలిగండ్ల : ప్రకాశం, మార్కాపురం జిల్లాల, కనిగిరి నియోజకవర్గం, వెలిగండ్ల మండలం ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అని ప్రకాశం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల కాశిరెడ్డి, మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌదకట్ల హరి కృష్ణ, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, రావి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు కేసరి రమణారెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు బొబ్బ రమణారెడ్డి, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కర్నాటి భాస్కర్ రెడ్డి, ఏరువ చెంచి రెడ్డి, వెన్న రమణారెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, కసునూరి మౌలాలి, మాజీ సర్పంచ్ సోము చౌదారెడ్డి, బొబ్బ భూపాల్, వైస్ ఎంపీపీ ఎర్రబోయిన భారతి, టిడిపి నాయకులు ఎర్రబోయిన నాగూర్ యాదవ్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభాకాంక్షలు తెలిపిన 'దారపనేని'

విశాలాంధ్ర-పామూరు రూరల్ : కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు, కనిగిరి నియోజకవర్గ ప్రజలందరికీ కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం లో ఎన్నో ఆశలు, ఆశయాలతో నియోజకవర్గంలోని ప్రజల కలలన్నిటిని సాకారం చేయాలని, నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఆనందం, విజయం, శాంతి కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అదుతేమైన జ్ఞాపకాలు సృష్టించుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మురుగమ్మి ఎంపీటీసీ చెరుకూరి సతీష్ కుమార్ పిఎసిఎస్ చైర్మన్ పరిమి ఈశ్వరరావు టిడిపి సీనియర్ నాయకులు పువ్వాడి నాగరాజు నాగోతి శ్రీనివాసులు ఏఎంసి డైరెక్టర్ వడ్డంపూడి మాధవరావు పీసీపల్లి మాజీ ఎంపీటీసీ వేమూరి సుబ్బారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు గత సంవత్సరం 2025న కలిగించిన బాధలు నష్టాలు, కష్టాలు అన్నిటిని 2026 కొత్త సంవత్సరంలో అధికమించి ఇంటిల్లిపాది సుఖ సంతోషాలతో ఆరోగ్య అష్టైశ్వర్యాలతో విజయాలను అందుకోవాలని హ ృదయపూర్వకంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి నియోజకవర్గ ప్రజలకు నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ యారవ

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి, ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు, రైతులకు, కార్మికులకు, మహిళా మణులకు కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరం లో ఎన్నో ఆశలు, ఆశయాలతో నియోజకవర్గంలోని ప్రజల కలలన్నిటిని సాకారం చేయాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అదుతేమైన జ్ఞాపకాలు సృష్టించుకోవాలని రమా శ్రీనివాస్ ఆకాంక్షించారు.

శుభాకాంక్షలు ఎంపీపీ గంగసాని

విశాలాంధ్ర-పామూరు : వైసిపి మండల నాయకులకు, కార్యకర్తలకు, రైతులకు, కార్మికులకు, మహిళా మణులకు, అధికారులకు ఎంపీపీ గంగసాల లక్ష్మి, వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డిలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2026 వ సంవత్సరంలో ఎన్నో ఆశలు, ఆశయాలతో మండల ప్రజల కలలన్నిటిని సాకారం చేయాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, కొత్త ఏడాదిలో అదుతేమైన జ్ఞాపకాలు సృష్టించుకోవాలని గంగసాని లక్ష్మి, హుస్సేన్ రెడ్డిలు ఆకాంక్షించారు.

శుభాకాంక్షలు ఎస్సై శ్రీకాంత్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల నాయకులు అధికారులకు, ప్రజలకు ఎస్ఐ బి శ్రీకాంత్ నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. 2026వ సంవత్సరంలో అడుగుతున్న మన ఆశలు ఆశయాలు ప్రజలు కలలు నెరవేరాలని అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరారు. అదేవిధంగా రోడ్లు దాటే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి అనవసరమైన వివాదాలకు పాల్పడకుండా అందరూ సుఖ సంతోషంగా నూతన సంవత్సర సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని కోరారు..

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర -వెలిగండ్ల : 2025 సంవత్సరానికి బై బై చెబుతూ 2026వ సంవత్సరానికి స్వాగతం పలుకుతున్న సందర్భంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం వెలిగండ్ల మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రకాశం జిల్లావైయస్సార్ ఉపాధ్యక్షులు, జిల్లా జడ్పిటీసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటీసి గుంటక తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కటికల వెంకటరత్నం, సర్పంచ్ కటికల రిబ్కా, వైసిపి నాయకులు సైకం వెంకటేశ్వర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ పాత జ్ఞాపకాలను వదిలివేసి కొత్త ఆలోచనలను పదును పెట్టాలని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

అభివృద్ధి పనులకు మునిసిపల్ కౌన్సిల్ ఆమోదం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం చైర్పర్సన్ ఎల్.ఎస్తేరమ్మ అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సమావేశపు హాలో జరిగింది. సమావేశంలో అద్దంకి పట్టణ అభివృద్ధికి అజెండాలో పొందు పరిచిన 23 అంశాలను మున్సిపల్ ఆర్ఐ అర్జునరావు సభ్యులకు చదివి వినిపించారు.అంశాలను సభ్యులు వ్యతిరేకించకపోవడంతో అజెండాలోని అంశాలన్నీ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు చైర్పర్సన్ తెలిపారు. కమిషనర్ రవీంద్ర,మున్సిపల్ వైస్ చైర్మన్ పద్మేష్,అనంతలక్ష్మి,మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

వైస్ ఎంపీపీ కోటా ప్రసన్నకు సత్కారం

విశాలాంధ్ర - పర్చూరు : పర్చూరు మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు కోటా ప్రసన్నను స్థానిక ఎమ్మార్పీ భవనంలో బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు దుశ్శాలువాతో సత్కరించారు.ఇటీవల జాతీయస్థాయిలో జరిగిన భగవద్గీతలోని 18 అధ్యాయాలలోని శ్లోకాలపై జరిగిన ఆన్లైన్ పరీక్షలో ప్రథమ విజేతగా నిలవగా సచ్చిదానంద స్వామి వారి చేతులు మీదుగా బంగారు పతకము,ప్రశంసా పత్రము,జ్ఞాపికమును అందుకున్న ప్రసన్నను అధికారులు, ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు సత్కరించి అభినందించారు.

కార్యకర్తలు ప్రశంసా పత్రాలు అందజేత

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మై టిడిపి యాప్ ద్వారా విజయవంతం చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపుగా ప్రశంసాపత్రాలను బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టెక్నాలజీ ఆధారంగా ముందుగా గుర్తింపు పొందిన వారితో పాటు ప్రతి కార్యకర్త కూడా పార్టీకి బలమే అన్న నమ్మకంతో అందరికీ విడతలవారీగా న్యాయం జరుగుతుందన్నారు.వచ్చే ఏడాదిలో కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత కల్పిస్తూ,పార్టీని ఇంకా బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామని తెలియజేశారు.

ప్రమాద బీమా పత్రం అందజేసిన ఎమ్మెల్యే వేగేశన

తెలుగుదేశం పార్టీ ప్రమాద భీమా రూ.100లతో సభ్యత్వ నమోదు చేసుకుని ప్రమాదవశాత్తు బాపట్ల నియోజకవర్గం బాపట్ల మండలం గుడిపూడి గ్రామానికి చెందిన యంపరాల ఆంజనేయులు మరణించగా వారికి తెలుగుదేశం పార్టీ రూ.5 లక్షలు ప్రమాద భీమా పత్రం యంపరాల ఆంజనేయులు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ ఒక్క రాజకీయ పార్టీ చేయని విధంగా కార్యకర్తల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిన ఘన చరిత్ర మన తెలుగుదేశం పార్టీది అని అన్నారు.తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం,బలగం పసుపు సైన్యం సంక్షేమం కోసం వందల కోట్లు వెచ్చించిన తెలుగుదేశం పార్టీ వంద రూపాయలతో టిడిపి సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిందన్నారు.కార్యకర్తలు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం చూసే ఏకైక రాజకీయ పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.

ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ

పట్టణంలోని ఇస్లాంపేటలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షన్లు జనవరి 1వ తేదీ నూతన సంవత్సరం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఒకరోజు ముందు 31వ తేదీన పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని బుధవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల లోపు అధికార యంత్రాంగంతో కలిసి గ్రామాలలో పట్టణాలలో వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు ఇంటింటికి తిరిగి పెన్షన్లు అధికార యంత్రాంగంతో కలిసి పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు సాంబిరెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,వార్డు ప్రెసిడెంట్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - ఇంకొల్లు : పేదల సంక్షేమం కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు.పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమం ఇంకొల్లు మండలం ఇంకొల్లు పంచాయతీ కార్యాలయంలో బుధవారం జరిగింది.అనంతరం పంచాయతీ కార్యాలయం ఆవరణలో రూ.నాలుగు లక్షలతో దాతలు నిర్మించి న నూతన వేదికను కలెక్టర్ వినోద్ కుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కలిసి ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు.పేదలు,నిరుపేదలను సంరక్షించడానికే పింఛన్ పథకాన్ని ప్రభుత్వం సమర్థంగా అమలు చేస్తుందని కలెక్టర్ చెప్పారు.వృద్ధ తల్లిదండ్రులను పిల్లలు విస్మరించరాదని సూచించారు.పింఛన్ పంపిణీ సమయంలోనైనా తల్లిదండ్రులను పరామర్శించాలన్నారు. బాపట్ల జిల్లా 20 మండలాలకు చేరడం,అద్దంకి నియోజకవర్గంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు.బ్లాక్ బార్లీ పొగాకును ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా కొనుగోలు చేసిందన్నారు.మిగిలిపోయిన మరికొంత పొగాకు కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామన్నారు.గడిచిన నష్టాలను చూసిన రైతులు ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగు చేసుకోవాలని సూచించారు. మార్టూరు మండలంలో ఎం.ఎస్.ఎమ్.ఈ పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఇంకొల్లు మండలంలో ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు.ప్రతి నెలలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నామని, యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమర్థంగా అమలు చేస్తున్నారని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని,పర్చూరు ఇంకొల్లు రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించాలని కోరారు.బ్లాక్ బర్లీ పొగాకు మొత్తాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసిందని,ఇలాంటి పరిస్థితి మరోసారి రాకుండా చూడాలన్నారు.ఈ విషయాన్ని గుర్తించి రైతులు వాణిజ్య పంటలు వేయరాదని సూచించారు.ఈ కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ విజయకుమార్,చీరాల ఆర్డీవో చంద్రశేఖర్,ఉప కలెక్టర్ లవన్న,మండల ప్రత్యేక అధికారి శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు,ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

బొకేలు,శాలువాలు వద్దు : అశోక్ కుమార్

విశాలాంధ్ర - సంతమాగులూరు : నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని తనకు బొకేలు, శాలువాలను తీసుకురావద్దని అద్దంకి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు.ఒకవేళ తనపై అభిమానంతో ఏమైనా తీసుకు రావాలని అనుకుంటే స్కూలు పిల్లలకు ఉపయోగపడే బ్యాగులు,నోటు పుస్తకాలు,పెన్నుల రూపంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఈ నూతన ఏడాదిలో మీరు ఆయురారోగ్యాలతో జీవించాలని,మీరు తలపెట్టిన ప్రతి కార్యంలో విజయం సిద్ధించాలని కోరుతూ అద్దంకి నియోజకవర్గ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,ప్రజలకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

శిథిలావస్థకు చేరిన అచ్చివారి అంకమ్మ గుడి

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని పూనూరు గ్రామంలో గ్రామ దేవత,అచ్చి వారి అంకమ్మ అమ్మవారు,దేవాలయం శిథిలావస్థకు చేరడంతో గుడి పునర్నిర్మాణానికి దేవాదాయ శాఖ వారు సహాయ సహకారాలు అందించాలని,గ్రామస్తులు కోరుతున్నారు.పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి కూడా తీసుకువెళ్తామని,దేవాదాయ శాఖ నుంచి కొంత ఆర్థిక సాయం అందిస్తే మిగిలినది గ్రామస్తులు ఏర్పాటు చేసుకొని గుడి పునర్నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో రాటకొండ వరద బాబు, బత్తుల రాము,వంకాయలపాటి సుబ్బారావు,దరువూరి వీరయ్య చౌదరి,రాటకొండ కోటేశ్వరరావు,గుమ్మడి సుదీర్,తాళ్లూరి సాంబశివరావు,పెండ్యాల వీరబ్రహ్మం,కోటగిరి రామకృష్ణ, పావులూరి బాబు,పాలపర్తి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు : మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - జె.పంగులూరు : పేదల సేవలో అనే కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని నూజెళ్లపల్లి గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నేరుగా చేరాలన్న స్పష్టమైన లక్ష్యంతో,లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నామని పేదల జీవన భద్రతను బలోపేతం చేయడం,వారికి సామాజిక గౌరవం కల్పించడమే ప్రభుత్వ ప్రధాన బాధ్యతగా కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పంగులూరు మండల టీడీపీ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు,గ్రామ టీడీపీ నాయకుడు జె.పంగులూరు ఎస్సై బత్తిన వినోద్ బాబు,సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

న్యూఇయర్ వేడుకల్లో పోలీసుల సూచనలు పాటించాలి

విశాలాంధ్ర - జె.పంగులూరు : నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31వ తేదీ రాత్రి పూట పోలీస్ వారు సూచించిన క్రింది సూచనలు తప్పకుండ పాటించాలని లేకపోతే చట్టప్రకారం తగు చర్యలు తీసుకుంటామని జె.పంగులూరు స్టేషన్ ఎస్సై బత్తిన వినోద్‌బాబు పత్రికా ప్రకటనలో తెలిపారు.న్యూ ఇయర్ వేడుకల ముసుగులో పేకాటలు,కోడి పందాలు,జూదము వంటివి నిర్వహించిన,ఆడినా,అశ్లీల నృత్యాలు నిర్వహించిన అటువంటి వారిపై ప్రత్యేక బృందాల ద్వారా రైడ్‌లు నిర్వహిస్తామని తెలిపారు.పైన తెలిపిన పోలీసు వారి సూచనలు తప్పక పాటిస్తూ పోలీసు వారికి సహకరించాలని,హద్దులు దాటితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించుకోవాలి

విశాలాంధ్ర - అద్దంకి : అధిక రసాయన ఎరువులు వాడకం అనర్ధదాయకం అని అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు బి.ఎఫ్రాయిము తెలిపారు. బుధవారం మండలంలోని వెంపరాల,చక్రాయపాలెం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ అధికంగా యూరియా వాడకం వలన భూమి చౌడు బారుతుంది అని తెలిపారు.మొక్కలకు సూక్ష్మ పోషకాలు అందకుండా పోతున్నాయని,సమపాలల్లో ఎరువులు వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రభుత్వం మద్దతు ధరకు ధాన్యాన్ని రైతులు అమ్ముకోవాలని సూచించారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శివాని,ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు తదితరులు పాల్గొన్నారు.

పిఓడబ్ల్యు జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - రేపల్లె : ప్రగతిశీల మహిళ సంఘం (పిఓడబ్ల్యు) ఉమ్మడి గుంటూరు జిల్లాల జనరల్ కౌన్సిల్‌ను జనవరి ఐదో తేదీన బాపట్లలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షురాలు శీలం ఏసమ్మ తెలిపారు.ఈ సందర్భంగా రేపల్లెలోని ఉప్పుడి రోడ్డులో సంఘం కార్యాలయంలో జనరల్ కౌన్సిల్ సమావేశం కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏసమ్మ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు,అత్యాచారాలు,హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మహిళలు విద్యార్థులకు రక్షణ కల్పించడంలో విఫలమైందన్నారు.ఉత్తరప్రదేశ్లోని ఉన్నావులో మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బిజెపి ఎమ్మెల్యే కులదీప్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. పిఓడబ్ల్యూ నాయకులు నాగలక్ష్మి,ఈశ్వరమ్మ, మాధవి,నాగేంద్ర,లక్ష్మి,ఏఐ కెఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

ఎంపీపీ మేక ఆనందకుమారి

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులకు కృషి చేయాలని ఎంపీపీ మేక ఆనంద కుమారి తెలిపారు. బుధవారం స్థానిక ఎంఆర్సి సమావేశం హాలులో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు.మండల అభివృద్ధికి తోడ్పడాలని చెప్పారు.అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఎంపీడీవో వి.ప్రద్యుమ్న కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రారంభించిందని చెప్పారు.ప్రజా ప్రతినిధులు,సచివాలయాల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సర్వేపై ప్రజలకు అవగాహన పెంచాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న ఈ సర్వేని కచ్చితత్వానికి దగ్గరగా ఉండేటట్లు సర్వే చేసి విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఎక్స్టెన్షన్ అధికారి తేజస్వి మాట్లాడుతూ రబీ సీజన్‌లో రాయితీపై శనగ విత్తనాలు జెజె 11రకం 134 క్వింటాళ్లు,కాగ్‌టు రకం 180 క్వింటాలను రైతులకు అందజేసినట్లు చెప్పారు. అలాగే 1,159 మెట్రిక్ టన్నుల ఎరువులను పంపిణీ చేసినట్టు చెప్పారు. ధాన్యానికి రూ.2,389 ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని పేర్కొన్నారు. వెటర్నరీ అధికారి మహాలక్ష్మి మాట్లాడుతూ పశు పోషకులు తమ పశువులకు వ్యాక్సినేషన్ చేయించుకోవాలని,వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.చెరుకూరు వైద్యాధికారి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ రాబిస్ వ్యాధికి,విష సర్పాల కాటుకు గురైన వారికి వ్యాక్సి నేషన్ అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.విద్యాశాఖ ఎంఈఓ-1 శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ సూచనలు మేరకు ప్రత్యేక అవసరాల పిల్లల భవిత భవన్ ఇక నుండి పాఠశాలల్లో మిగిలిన విద్యార్థులతో కలిసి ఉండే విధంగా చర్యలు చేపట్టిందని చెప్పారు.ప్రస్తుతం పర్చూరులోని యూపీ స్కూల్లో నూతన భవన నిర్మాణం పూర్తయిందని ఇక నుండి జడ్పీ స్కూల్‌గా పేరు మారుతుందని త్వరలో జిల్లా కలెక్టర్ ప్రారంభిస్తారని చెప్పారు. ఏపీఓ రమేష్ మాట్లాడుతూ ఐదు గ్రామాల్లో ఉపాధి పనులు నిర్వహిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే పూర్తి చేసిన సిసి రోడ్డు,బిటి రోడ్లు,కంపోస్ట్ పిట్లు,షెడ్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.నూతన సంవత్సరం నుండి ఎంఎన్ఆర్ఇజీఎస్ పథకం పేరు కేంద్ర ప్రభుత్వం మార్పు చేస్తుందని తెలిపారు. పనికి సంబంధించిన వేతనాలను ఇకనుండి 15 రోజులు లోపే చెల్లిస్తారన్నారు.ఐసిడిఎస్ శాఖ సిడిపిఓ జి.సుభద్ర మాట్లాడుతూ బాల్యవివాహాలు నివారించడానికి గ్రామాల్లోని సర్పంచులు,ప్రజా ప్రతినిధులు సహకారం అందించాలని చెప్పారు. .ఇక నుండి డ్వాక్రా గ్రూపుల సమావేశం కనీసం 8 మంది గ్రూప్‌లోని సభ్యులు పాల్గొంటేనే సమావేశం జరిగినట్టుగా గుర్తిస్తారని చెప్పారు.డ్వాక్రా గ్రూప్ సభ్యుల జీవన ఉపాధి పెంపు లక్ష్యంగా బ్యాంకు లీకేజీ రుణాలను అందజేస్తున్నట్లు చెప్పారు.రూ.40 కోట్ల లక్ష్యానికి సంబంధించి ఇప్పటికే రూ.35 కోట్లు రుణాలు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చామని మిగిలిన రుణాలు రూ.15 కోట్లను కొత్త సంవత్సరం మార్చి లోపు డ్వాక్రా సంఘాల సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది అని చెప్పారు. డిప్యూటీ ఎంపీడీవో జీఎస్‌డబ్ల్యూఎస్ షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని,ఇంచార్జ్ డిప్యూటీ ఎంపీడీవో ఎం.శ్రీనివాసరావు,ఏవో శకుంతల,సీనియర్ సహాయకులు పి.నారాయణ రావు,హౌసింగ్ ఏఈ రామ కృష్ణ,ఎంఈఓ-2 వెంకటరామయ్య,పి.ఆర్ ఏ.ఇ శ్రీనివాసరావు, అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్ నాయకులపై రౌడీషీట్‌ను ఎత్తివేయాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ

విశాలాంధ్ర - బాపట్ల : ఏఐఎస్ఎఫ్,ఎఐవైఎఫ్ నాయకులపై పెట్టిన రౌడీషీట్‌లను ఎత్తివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ డిమాండ్ చేశారు.పేద విద్యార్థులకు ఉచిత విద్యను దూరం చేస్తుంటే ప్రశ్నించకుడదన్నారు.సమస్యలు వస్తే మేము ప్రశ్నిస్తామన్నారు.సీపీఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూతబడ్డ 4,500 ప్రభుత్వ పాఠశాలలను పున:ప్రారంభించే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు.ప్రతి మండలానికి ఒక్క ప్రభుత్వ జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్లు ఫీజు రివర్స్మెంట్,స్కాలర్షిప్ బకయిలు విడుదల చేసేంత వరకు,17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించేంత వరకు అడుగుతూనే ఉంటామన్నారు.సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేంత వరకు,పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్యాజులు కాస్మోటిక్ చార్జీలు పెంచేంత వరకు విద్యార్థుల పక్షాన నిరంతరం ఏఐఎస్ఎఫ్ జండా చేతబట్టి వాటి పరిష్కారం అయ్యేంత వరకు కూటమి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తూనే ఉంటామన్నారు.సమ సమాజ స్థాపన కోసం,సమానత్వం కోసం,ప్రతి ఒక్కరికి ఉచిత విద్య వైద్యం అందాలని నిరంతరం పోరాటం కొనసాగిస్తూనే ఉంటామని మీరు ఎన్ని కేసులు పెట్టినా,జైలు కోడలు మధ్యన కూర్చోబెట్టిన మా పోరాటం ఆగదు మీరు ఆపలేరు అని మీకు చేతనైతే విద్యార్థుల యొక్క సమస్యలను పరిష్కరించండి అన్నారు.అంతేకానీ ప్రశ్నిస్తున్న వారిపై రౌడీషీట్లు ఓపెన్ చేయడం విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ఈ కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.విద్యాశాఖ మంత్రి ఉన్న నారా లోకేష్ మీరు నిజంగానే విద్యారంగంలో సమస్యలు లేకుండా చూసుకుంటే విద్యార్థి సంఘాలు ఎందుకు మీ ప్రభుత్వంపై పోరాటాలు చేయవలసిన అవసరం లేదు కదా అన్నారు.

ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రాన్ని సందర్శించిన రైతులు

విశాలాంధ్ర -చెరుకుపల్లి : ప్రస్తుతం మండలంలో ఎక్కువగా అపరాల సాగు చేయడం జరుగుతుంద ని అందుకుగాను రెండవ పంటలో రైతులు మేలైన విత్తనాలు నుండి సస్యరక్షణ, సమగ్ర పోషణ వరకు పాటించవలసిన పద్ధతులు రైతులు తెలుసుకోవా లని మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్ అన్నారు.బుధవారం సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ వారి సౌజన్యంతో మండలంలోని రైతులను ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రానికి విజ్ఞాన యాత్రలో భాగంగా తీసుకు వెళ్ళటం జరిగింది.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ రైతులు సస్యరక్షణలో కేవలం రసాయనాలు మాత్రమే కాకుండా జీవ శిలీంద్ర నా సీనులు ట్రైకోడెర్మా విరిడి వంటి వాటిని వాడుకోవాలన్నారు.శాస్త్రీయ నామం లేని మందులను వాడకూడదన్నారు. కె.వికేలో సాగు చేస్తున్న వివిధ రకాల విత్తనాలైన ఎల్‌బిజి 787,జిబిజి 190,జిబిజి 164,ఎల్‌బిజి 884,ఎల్‌బిజి 932 విత్తనాల క్షేత్రాలను చూపి వాటి లక్షణాలను తెగుళ్లను తట్టుకునే సామర్థ్యం గురించి వివరించారు.సస్యరక్షణ శాస్త్రవేత్త రేవతి జీవన సాయినాల ల్యాబ్ గురించి వాటి పనితనం గురించి రైతులకు తెలియజేశారు.డాక్టర్ నవీన్ షెడ్ నెట్‌లో సాగు చేస్తున్న ఉద్యానవన పంటల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ.లక్ష్మి వ్యవసాయ విస్తరణ అధికారి రామకృష్ణ,గ్రామ వ్యవసాయ సహాయకులు,గ్రామ రైతులు,కృషి విజ్ఞాన కేంద్రం రీసెర్చ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్ట్స్ అండ్ కల్చరల్ పోటీల్లో రత్నకుమార్‌కు ప్రథమ బహుమతి

విశాలాంధ్ర - యద్దనపూడి : జిల్లా స్థాయి ఆర్ట్స్ అండ్ కల్చరల్ పోటీలలో యద్దనపూడి ప్రత్యేక అవసరాలు పాఠశాల విద్యార్థి మున్నంగి రత్న కుమార్‌కు తప్పేట వాయించటంలో జిల్లా స్థాయి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థిని జిల్లా సమన్వయకర్త ఐఇ వింగ్ సమన్వయకర్త ఎం.జోత్స్న చేతుల మీదుగా సర్టిఫికెట్, మెమెంటోను అందజేశారు.విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - సంతమాగులూరు : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను వెల్లల చెరువుకు చెందిన టీడీపీ బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నక్కల రాఘవ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.తనకు ఉపాధ్యక్షుని పదవి వచ్చేందుకు సహకరించిన గొట్టిపాటికి కృతజ్ఞతలు తెలిపారు.మంత్రి నాయకత్వంలో పార్టీ అభివృద్ధికి తనవంతు శక్తివంచన మేర కృషి చేస్తానని ఆలూరి పేర్కొన్నారు.

విద్యార్థులకు పరుపులు పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లెలోనీ ప్రభుత్వ బాలికల బీసీ హాస్టల్‌లో పాములపాటి సందీప్,తలశిల దినేష్‌ల సహకారంతో టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్ పరుపులు పంపిణీ చేశారు.కార్యక్రమానికి సహకరించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోని ఆర్డీవో ఎన్.రామలక్ష్మి, తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివ రావు,మండల ఆర్ఐ రాంబాబు,హాస్టల్ వార్డెన్ అనిత పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె పెద్ద మసీదు దగ్గర బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ మంజూరు చేసిన రూ.20 లక్షల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు, టౌన్ ప్లానింగ్ అధికారి గోవర్ధన్,మాజీ కౌన్సిలర్ షేక్ జమీర్,టిడిపి బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గుర్రం మురహరరావు, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ సలీం,జామియా మసీదు కార్యదర్శి షేక్ మొహిద్దిన్,26వ వార్డు టిడిపి అధ్యక్షులు పఠాన్ గౌస్ మొహిద్దీన్, మసీదు పెద్దలు వార్డ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - జె.పంగులూరు : నూతన సంవత్సర క్యాలెండర్,డైరీలను జె.పంగులూరు మండల విద్యాశాఖ అధికారులు బుధవారం ఆవిష్కరించారు. డైరీలను పంగులూరు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈఓ-1 నాగభూషణం,ఎంఈఓ-2 గోగుల వీరాంజనేయులు బుధవారం ఆవిష్కరించారు. మండల యూటీఎఫ్ అధ్యక్షులు బి.రవిచంద్ర బాబు,ప్రధాన కార్యదర్శి డి. రా మాంజనేయులు,జిల్లా కార్యదర్శి ఎస్‌విడివి ప్రసాద్,రావి శ్రీనివాసరావు,ఏడుకొండలు, మధుసూదన్ రెడ్డి,జిల్లా కౌన్సిలర్ రమాదేవిలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని నూజెళ్లపల్లి గ్రామంలో చేసిన పలు అభివృద్ధి పనులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ బుధవారం ప్రారంభించారు.రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు,డ్రైన్ల ప్రారంభోత్సవంతో పాటు రూ.5 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన బస్ షెల్టర్‌ను,తొమ్మిది లక్షల రూపాయల దాతల సాయంతో నిర్మించిన ఆడిటోరియంను,గ్రామ టీడీపీ కార్యాలయాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు.అలాగే దాతల సహకారంతో గ్రామంలోని ఎస్సీ కాలనివాసులకు 46 సెంట్ల స్మశానవాటికను కూడా కేటాయించారు.

పేదలకు అండగా ప్రభుత్వం : కలెక్టర్

విశాలాంధ్ర - ఇంకొల్లు : పేదలకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ఇంకొల్లు మండలం ఇంకొల్లు గ్రామంలో ప్రారంభించారు.లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు అందజేశారు.వృద్ధాప్య పింఛన్ లబ్దిదారురాలైన లేళ్ల సింగమ్మ, అత్తులూరి రుక్మిణికి వితంతు పింఛన్,నర్రా వెంకటేశ్వర్లుకు వృద్ధాప్య పింఛన్ అందజేశారు. లబ్ధిదారుల యోగక్షేమాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ సొమ్మును ఎలా వినియోగించుకుంటారని ఆరా తీశారు.గుండె జబ్బుతో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్నానని సింగమ్మ చెప్పడంతో తక్షణమే వైద్యాధికారులను పిలిపించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.భర్త చనిపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నానని,సొంత ఇల్లు లేక అద్దె కట్టుకుంటున్నానని చెప్పడంతో కలెక్టర్ స్పందించారు.రుక్మిణికి ఇంటి స్థలం కేటాయించి,నిర్మాణానికి ఏఐవైఎఫ్ పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.92 ఏళ్ల వృద్ధుడు వెంకటేశ్వర్లుకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్‌డిఓ టి. చంద్రశేఖర్,డిఆర్ డిఏ పిడి ఉప కలెక్టర్ లవన్న,మండల ప్రత్యేక అధికారి జిల్లా మార్కెటింగ్ శాఖ ఏడి రమేష్ బాబు,తహసిల్దార్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : అగ్ని ప్రమాద బాధితులను ప్రతి ఒక్కరు ఆదుకోవాలని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు.బాపట్ల మండలం బర్తిపూడి గ్రామంకు చెందిన తలకుర్తి ప్రభుదాస్ పూరిల్లు అగ్నిప్రమాదం సంభవించి సర్వస్వం కోల్పోయిన అగ్ని ప్రమాద బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా సభ్యులు బీమా కోటేశ్వరరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదం సంభవించి పూర్తిగా ఇల్లు కాలిపోయి సర్వస్వం కోల్పోయిన బాధితులకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆదుకోవడం బాధితులకు కొండంత అండగా నిలుస్తుందన్నారు.ఈ బాధితులను మరికొందరు ముందుకు వచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు.ఈ ఆర్గనైజేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సభ్యులందరూ సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావడం సంతోషనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి,సంయుక్త కార్యదర్శి బొగ్గవరపు శివ,కోశాధికారి జోగి సువర్ణరాజు,బండ్రెడ్డి అంకమ్మరావు,విన్నకోట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యువత రక్తదానం

విశాలాంధ్ర - రేపల్లె : యువతీ యువకులు రక్తదానం చేసి క్షతగాత్రుల ప్రాణాలను కాపాడాలని టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్ అన్నారు.బుధవారం పట్టణంలో రక్తదాన శిబిరాన్ని శివప్రసాద్ ప్రారంభించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సూఫీ పుణ్యక్షేత్రమైనటువంటి కడప ఆస్థాన ఎ మగ్దుముల్లాహి అమీన్ పీర్ దర్గా (పెద్ద దర్గా) 10వ పీఠాధిపతి అయినటువంటి హాజరత్ ఖ్వాజా సయ్యద్ షా అమినుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేని చిష్టిఉల్ ఖాదరి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని యువకుల రకదానంతో శివప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెడ్ క్రాస్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య,క్లబ్ ప్రతినిధి సయ్యద్ కరీముల్లా,టిడిపి పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ,టిడిపి నాయకులు షేక్ జమీర్,జి.మురహరరావు,ధర్మ తేజ,షేక్ మొహిద్దిన్,షేక్ అక్రమ్,షేక్ కరీం,షేక్ మొబిన్,షేక్ ఖాదర్ భాష, వెనిగళ్ళ శివ సుబ్రహ్మణ్యం,టిడిపి మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలోనూ రాణించినట్లయితే మానసిక ఉల్లాసం కలుగుతుందని డిపి ఐఎస్ మేనేజింగ్ డైరెక్టర్ పైనం సాయి రంగారెడ్డి అన్నారు. బుధవారం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిపి ఐఎస్ఓ ఏపీ,తెలంగాణ హెడ్ సిహెచ్ రామరాజు,ప్రిన్సిపల్ మణి వర్మ,నాన్ అకాడమిక్ డైరెక్టర్ వి.సుధా మాధవి,ఐడిపిఎస్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపల్ రవి ప్రకాష్ పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. .ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించారు.విజేతలైన విద్యార్థులకు,తల్లిదండ్రులకు బహుమతులను అందించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.క్రీడా దినోత్సవం ఆనందోత్సవాల మధ్య విజయవంతం చేశారు.

ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే రౌడీషీట్లు తెరుస్తారా :ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-పామూరు రూరల్ : విద్యార్థి యువజన రంగాల సమస్యల పరిష్కారం కోసం నిత్యం సమస్యల కోసం పోరాటాలు చేస్తున్న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల మీద విశాఖపట్నంలో రౌడీషీట్ పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి ప్రభాకర్ కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యమాలను అణిచి వేయాలని ఉద్దేశంతో రౌడీషీట్లు పెట్టడం దారుణమని ఇలాంటి రౌడీషీట్లు ఎన్ని పెట్టిన ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. వెంటనే విద్యార్థి యువజన సంఘాల నాయకుల మీద పెట్టినటువంటి రౌడీషీట్లు ఎత్తివేయాలని ఆయన కోరారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

విశాలాంధ్ర - సింగరాయకొండ : కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రాధాన్యమని రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య అన్నారు. సింగరాయకొండ మండల పరిధిలోని కనుమళ్ళ గ్రామ పంచాయితీలో బుధవారం లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అధిక మొత్తంలో సామాజిక భద్రతా పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశేనని, కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యిందని తెలిపారు. 2026 నూతన సంవత్సరంలోను ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్‌లోని సెయింట్ ఆన్స్ పాలిటెక్నిక్ విద్యార్థులు

విశాలాంధ్ర - చీరాల : చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీకి చెందిన పాలిటెక్నిక్ విద్యార్థులు జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో ఓవర్‌ఆల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించినట్లు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎస్‌విడి అనిల్ కుమార్ తెలిపారు. ఇటీవల ఒంగోలులోని దామచర్ల ఆంజనేయులు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌లో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ కేటగిరీల్లో విన్నర్స్,రన్నర్స్‌గా నిలిచి ఓవర్‌ఆల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.వాలీబాల్,చెస్,షటిల్ బ్యాడ్మింటన్ (సింగిల్స్, డబుల్స్) పోటీల్లో విజేతలుగా నిలవగా,కబాడి పోటీల్లో రన్నర్స్‌గా నిలిచినట్లు తెలిపారు. కళాశాల డైరెక్టర్ (డిప్లమా) కె.విజయభాస్కర రెడ్డి కూడా విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.విద్యార్థుల ఈ ఘనవిజయానికి వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు,సి.సుబ్బారావు,డైరెక్టర్ (అక్రిడిటేషన్స్) ఆర్.వి రమణమూర్తి,మేనేజర్ (అడ్మినిస్ట్రేషన్)తో పాటు వివిధ విభాగాధిపతులు, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు అభినందనలు తెలిపారు.

కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

- రౌడీ కార్యకలాపాలను సహించం
- ఎస్పీ బి.ఉమామహేశ్వర్

విశాలాంధ్ర - బాపట్ల : రౌడీ కార్యకలాపాలను సహించబోమని,ఎవరైనా పాల్పడితే చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు.ముందుగా పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం స్టేషన్ పరిసరాలు,రైటర్ గది,కంప్యూటర్ రూమ్,వివిధ కేసుల్లో సీజ్ చేయబడిన వాహనాలు,ఉమెన్ హెల్ప్ డెస్క్,రిసెప్షన్,స్టేషన్ ఎస్‌హెచ్‌ఓల గదులను పరిశీలించారు.అత్యవసర నంబర్లకు వచ్చిన కాల్స్‌కు పోలీసులు ఏ విధంగా స్పందిస్తున్నారో, కాల్ వచ్చిన తరువాత ఎంత సమయంలో సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరిస్తున్నారో వివరంగా ఆరా తీశారు.సంబంధిత వివరాలను రికార్డుల్లో క్షుణ్ణంగా నమోదు చేస్తున్నారా లేదా అనే అంశాన్ని పరిశీలించారు.అత్యవసర కాల్స్‌కు వేగంగా స్పందించాలని,నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.వార్డ్ సచివాలయ మహిళా పోలీసులతో ప్రత్యేకంగా మాట్లాడి వారు విధులు నిర్వహిస్తున్న వార్డ్ సచివాలయాల వివరాలను తెలుసుకున్నారు.మహిళా పోలీసులందరూ ఉన్నత విద్యావంతులైనందున మహిళలకు,విద్యార్థులకు శక్తి యాప్,మహిళా చట్టాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో శక్తి బృందాలతో కలిసి పాల్గొనాలని సూచించారు.మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై తక్షణ స్పందన ఉండాలని,గంజాయి లేదా ఇతర అసాంఘిక,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల సమాచారాన్ని స్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు వెంటనే తెలియజేయాలని తెలిపారు.పోలీస్ అధికారులు తమ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి,సంబంధిత న్యాయస్థానాల్లో అభియోగపత్రాలు దాఖలు చేసి నిందితులకు శిక్షలు పడేలా కేసుల ట్రయల్స్‌ను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నూతన సంవత్సరం సందర్భంగా డిసెంబర్ 31 రాత్రి ప్రధాన కూడళ్లలో,ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి విస్తృతంగా పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.రోడ్లపై గుంపులుగా తిరగకుండా,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా,మద్యం సేవించి వాహనాలు నడపకుండా,సైలెన్సర్లు తొలగించిన ద్విచక్ర వాహనాలతో రణగొణ ధ్వనులు సృష్టిస్తూ నడపకుండా,రోడ్లపై కేక్ కట్టింగ్ చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు,పోలీస్ సిబ్బందికి ముందస్తుగా 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలు ఇచ్చిన మార్గదర్శకాల మేరకు నూతన సంవత్సరంలో పోలీస్ శాఖ పరంగా లక్ష్యాలను నిర్దేశించుకొని జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుందన్నారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ,రౌడీ కార్యకలాపాల నియంత్రణ,రోడ్డు ప్రమాదాలు తగ్గించడం,నేరాలు,సైబర్ నేరాల నియంత్రణకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో విధులు నిర్వహిస్తామని తెలిపారు.జిల్లా ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఆనందంగా, ఆహ్లాదకరంగా జరుపుకోవాలని,వేడుకల సందర్భంగా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా,రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. సముద్రతీర ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించుకోదలచిన రిసార్ట్స్ హోటల్ నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు పొందాలని సూచించారు.పోలీస్ శాఖ సూచనలను ఉల్లంఘించి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి,సంబంధిత కోర్టుల్లో అభియోగపత్రాలు దాఖలు చేసి నిందితులకు శిక్ష పడేలా గుడ్ ట్రయల్ మానిటరింగ్ నిర్వహించాలని ఆదేశించామన్నారు. బాపట్ల,చీరాల పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయు లు,ఎస్‌బీ సీఐ జి.నారాయణ, బాపట్ల పట్టణ సీఐ ఆర్.రాంబాబు,పోలీస్ స్టేషన్ ఎస్సైలు,సిబ్బంది,వార్డ్ సచివాలయ మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

చీరాల నియోజకవర్గ అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య

విశాలాంధ్ర - చీరాల : నియోజకవర్గంలో గ్రామీణ అభివృద్ధి వేగవంతం కానుందని ఉపాధి హామీ పథకం కింద రూ.11 కోట్ల నిధులను మంజూరు అయినట్లు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలిపారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా,ప్రజలకు మౌలిక వసతులు మరింత మెరుగుపరచాలనే సంకల్పంతో ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు.మంగళవారం చీరాల మండలం ఈపురుపాలెం, వాడరేవు గ్రామాలు,వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద రూ.2.70 కోట్ల వ్యయంతో నూతన రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శంకుస్థాపన చేశారు.గ్రామాల్లో రహదారి వసతులు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కె.జనార్దన్‌రావు, మున్సిపాలిటీ చైర్మన్ మించాల సాంబశివరావు, టిడిపి నాయకులు కీర్తి పూర్ణచంద్రరావు,చప్పిడి వెంకట్రావు, వెంకటేశ్వర్లు, రాముడు,పోతురాజు, గొల్లప్రోలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు

యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ఎస్సై మర్రి వెంకట శివకుమార్

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : యువత డ్రగ్స్,మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని చందోలు ఎస్సై మర్రి వెంకట శివకుమార్ సూచించారు.ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా బుధవారం చందోలు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల శారీరకంగా,మానసికంగా తీవ్ర నష్టం కలుగుతుందని హెచ్చరించారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇంటర్నెట్ వినియోగంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని,అనుమానాస్పద లింకులను క్లిక్ చేయరాదని సూచించారు.దొంగతనాలు,చోరీలు నివారించేందుకు ప్రతి ఇంటి ముందు,వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలకు వాహనాలు నడపనివ్వకూడదని స్పష్టం చేసిన ఆయన,వాహనం నడిపే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు.రెండు చక్రాల వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెచ్చరించారు.చట్టాలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్సై కోరారు.

నేటి నుంచి ప్రకాశం జిల్లాలో అద్దంకి నియోజకవర్గం

ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు

విశాలాంధ్ర - అద్దంకి : నేటి నుండి అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో కొనసాగుతుందని కలెక్టర్ రాజాబాబు తెలిపారు.బుధవారం ఆయన అద్దంకిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా అద్దంకి నియోజకవర్గం ప్రకాశం జిల్లాలో ప్రభుత్వం విలీనం చేసినట్లు తెలిపారు.అంతేకాకుండా అద్దంకి దర్శి నియోజకవర్గాల్లోని పది మండలాలతో అద్దంకిలో రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు.ప్రజలకు పరిపాలన చేరువ చేసేందుకు ప్రభుత్వం కొత్త రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలో రెవెన్యూ సమస్యల మీద నెలరోజులపాటు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అద్దంకి రెవిన్యూ డివిజన్ కార్యాలయ ఇన్చార్జి ఆర్డీవోగా ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న నియమించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఇంచార్జి రెవెన్యూ డివిజన్ అధికారి లక్ష్మీ ప్రసన్న,తహసీల్దార్లు పాల్గొన్నారు.

సిఎస్ఆర్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండల కేంద్రమైన సంతనూతలపాడు సమీపంలోని ఒంగోలు- కర్నూలు రహదారి వద్ద గల మన్నంవారిపాలెం డొంక వద్ద బుధవారం నూతన సిఎస్ఆర్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం కార్యక్రమనికి సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ జిల్లా టిడిపి నాయకులు బొమ్మినేని రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఎస్ ఆర్ ఫ్యామిలీ గార్డెన్ రెస్టారెంట్ యాజమాన్యం శ్రీనివాసరావు చిట్టెం శెట్టి వెంకట సురేష్ బాబు ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ జిల్లా టిడిపి నాయకులు బొమ్మినేని రామాంజనేయులకు శాలువాలు కప్పిఘనంగా సత్కరించారు. మొదట వేద పండితులు గూడా సాయిరాం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్ టిడిపి నాయకులు కొంకా చిన్నారావు మండలాల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు గొట్టిపాటి రాఘవరావు బాపట్ల పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తన్నీరు శ్రీనివాసరావు మండల టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్బూరి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ మన్నం రంగనాయకమ్మ మార్పిడి జనార్ధన్ ముప్పరాజు శ్రీనివాసరావు మండల టిడిపి మహిళా సంఘం అధ్యక్షురాలు ఎన్ మాధవి ఈదర విష్ణు వాశేపల్లి వెంకటేశ్వర రెడ్డి నలమోతు శ్రీనివాసరావు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు: ఎమ్మెల్యే ఉగ్ర

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గం ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు 2026 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటనల్లో ఆయన తెలిపారు. నూతన సంవత్సరం వేడుకలు ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరం మీకు ఆనందం, విజయం తీసుకురావాలని,అనుకున్న ప్రతి పనిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. వార్త, ఫోటో తప్పక వాడగలరు

నూతన సంవత్సర శుభాకాంక్షలు -తాతపూడి మేరిపుష్ప

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గ వెలిగండ్ల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అని జార్జ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం (దేవా), వెలిగండ్ల వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 గతించిన కాలానికి ప్రజలే ఎదుర్కొన్న ఇబ్బందుల నుండి గట్టెక్కి 2026 సంవత్సరానికి నూతన ఉత్తేజాన్ని నింపుకొని ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు.

జన సైనికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు: కోట

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ జనసైనికులకు, కార్యకర్తలు, అభిమానులకు, సమాజ శ్రేయోభిలాషులు అందరికీ కోట హనుమంతరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా జనసేన పార్టీలో చేరిన ఆర్యవైశ్య సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, జనవరి ఒకటో తేదీన ఉదయం 9.30 గంటలకు జనసేన పార్టీ కార్యాలయంలో వారి చేరికలను అభినందిస్తూ సత్కారించడం జరుగుతుందని ఈ కార్యక్రమనికి దర్శి నియోజకవర్గ జనసేన కార్యకర్తలు అభిమానులు, శ్రేయోభిలాషులు, పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు:బొల్లా

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డికి పామూరు మండల ఎన్డీఏ కూటమి నాయకులకు, కార్యకర్తలకు, రైతులకు, కార్మికులకు, మహిళా మణులకు, అధికారులకు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, కొత్త అవకాశాలతో నిండి ఉండాలని, మీ లక్ష్యాలన్నీ నెరవేరాలని, అద్భుతమైన జ్ఞాపకాలు సృష్టించుకోవాలని బొల్లా ఆకాంక్షించారు.

ఏవో శారద భార్గవ్‌రామ్‌లకు పదవి విరమణ సత్కారం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పనిచేస్తున్న ఏవో జి శారద కుమారి బుధవారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో ఎంపీడీవో డి సురేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరి బాబు ఎంపీపీ బుడంగుంట విజయ జడ్పిటిసి దుంపా రమణమ్మలు ఏవో జి శారద కుమారి భార్గవ్ రామ్ దంపతులకు శాలువా కప్పి సత్కరించారు. తహసీల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవోలు పి రవికుమార్ యు అరుణ్ కుమారిలు ఎస్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం యంపిడివో బి.బాబురావు,డిప్యూటీ యంపిడివోలు జి.రామకృష్ణ,పల్నాటి శ్రీరాములు పర్యవేక్షించారు.అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని పేర్కొన్నారు.బుధవారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపట్టిన పేదల సేవలో కార్యక్రమాల భాగంగా లబ్ధిదారుల ఇంటి వద్ద పెన్షన్ అందించారు. ప్రభుత్వం పేదల జీవనోపాధి దృష్ట్యా సంక్షేమ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసిందన్నారు. అర్హులందరికీ పెన్షన్ అందేలా పంచాయతీ స్థాయిలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు.

మద్యం సేవించి వాహనాలు నడపవద్దు: సీఐ సుబ్బరాజు

విశాలాంధ్ర - అద్దంకి : నూతన సంవత్సరం సందర్భంగా యువకులు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సీఐ సుబ్బరాజు సూచించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు.సౌండ్ బాక్స్‌లతో శబ్దాలు చేయరాదన్నారు.త్రిబుల్ రైడింగ్ చేసిన రోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతున్న చర్యలు తప్పన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలు ఏమి చేస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు.నేటి నుంచి అద్దంకి పోలీస్ స్టేషన్ ప్రకాశం జిల్లా పరిధిలోకి వస్తుందన్నారు.అద్దంకి సర్కిల్ పరిధిలోని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర - చెరుకుపల్లి : పదవ తరగతి వరకు చదువుకొని విలాసాలకు బానిసలై వాటికోసం దొంగతనాలకు పాల్పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుందని ఎస్సై టి.అనిల్ కుమార్ అన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ జల్సాల కోసం బైకు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపడుతున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని వివిధ ప్రాంతాలలో ఇంటి ముందు నిలిపిన ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తూ అదే వృత్తిగా జీవిస్తూ అండగా మరో ఇద్దరిని కలుపుకొని దొంగతనాలు చేస్తున్న ముద్దాయిల వద్ద నాలుగు బైకులను స్వాధీన పరుచుకోవడం జరిగిందన్నారు.ఈ బైక్‌ల విలువ సుమారు రూ.2,35,000 వరకు ఉంటుందన్నారు.ఇందులో మూడు ద్విచక్ర వాహనాలు చెరుకుపల్లి పరిధిలోవి కాదా ఒక వాహనం చల్లపల్లి స్టేషన్ పరిధిలో దొంగతనం చేయడం జరిగిందన్నారు.ముగ్గురిలో బుధవారం ఒక ముద్దని అరెస్ట్ చేయడం జరిగిందని మిగిలిన ఇద్దరు ముద్దాయిలను త్వరలో అరెస్టు చేసి కోర్టులో అప్పజెప్పిదామన్నారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు:ఎమ్మెల్యే బూచేపల్లి

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గ ప్రజలకు ప్రకాశం జిల్లా ప్రజలకు శాసనసభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ శివప్రసాద్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు జనవరి ఒకటో తేదీన దర్శి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి సంజీవరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపారు.

ఘనంగా కోటేశ్వరరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బాపట్ల : బహుజన సమాజ్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు,ప్రజా ఉద్యమకారుడు, సమాచార హక్కు చట్టంపై పని చేసే నిరంతర కార్యకర్త కాగిత కోటేశ్వరరావు జన్మదిన సందర్భంగా బుధవారం బాపట్ల అంబేద్కర్ భవన్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ సమస్య పరిష్కారానికి అనునిత్యం పరితపించే నాయకుడు అని పలువురు అన్నారు. అంబేద్కర్ భవన్లో కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాములు, రాజారావు, చార్వాక,రోజన్ బాబు,ఆట్ల బాలాజీ రెడ్డి కాగిత ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.